ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 10.09.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ చట్టాలు , సంప్రదింపులు, బహుపాక్షిక సహకారంపై ఆధారపడిన సురక్షితమైన, శాంతియుతమైన, సుస్థిరమైన అంతరిక్ష రంగానికి భారత్ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 18వ బ్రిక్స్ సదస్సుకు హాజరవుతారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈరోజు ప్రకటించింది.

3. 2 లక్షల 30 వేలకు పైగా స్టార్టప్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద అంకుర పరిశ్రమల అనుకూల వ్యవస్థగా ఉందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

4. దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్ సెమీ ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో ఈరోజు భారత్, బంగ్లాదేశ్ తో తలపడుతుంది.

**FUR. REV. PM-SPACE SUMMIT**

అంతర్జాతీయ చట్టాలు, సంప్రదింపులు, బహుపాక్షిక సహకారంపై ఆధారపడిన సురక్షితమైన , శాంతియుతమైన, సుస్థిరమైన అంతరిక్ష రంగానికి భారత్ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. శాస్త్రీయ సమాచారం పారదర్శకత , సమగ్రతతో ప్రజలందరి ప్రయోజనాలకు ఉపయోగపడాలని ఆయన అన్నారు. పారిస్‌లో నేడు జరుగుతున్న అంతర్జాతీయ అంతరిక్ష సదస్సులో ఆయన వర్చువల్‌గా ప్రసంగించారు. అంతరిక్ష కక్ష్యలు

మరింత రద్దీగా మారుతున్నందున , ఘర్షణ కంటే సహకారానికి , స్వల్పకాలిక లాభం కంటే సుస్థిరతకు, బహిష్కరణ కంటే సమ్మిళితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. భా రత్ విధానం 'వసుధైవ కుటుంబకం ' అంటే 'ఒకే భూమి , ఒకే కుటుంబం , ఒకే భవిష్యత్తు' అనే సూత్రంతో ముడిపడి ఉందని ఈ స్ఫూర్తి ఇప్పుడు భూమిని దాటి ప్రయాణించాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు. దేశ అంతరిక్ష ప్రయాణంలో సాధించిన అద్భుతమైన పురోగతిని ముఖ్యంగా ప్రస్తావిస్తూ, దేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 ద్వారా భారత్ చంద్రుని దక్షిణ ధ్రువానికి సమీపంలో అడుగుపెట్టిన మొదటి దేశంగా నిలిపారని , ఆదిత్య-ఎల్1 సూర్యుని రహస్యాలను ఛేదిస్తోందని మోదీ అన్నారు. 2035 నాటికి భారత అంతరిక్ష కేంద్రాన్ని స్థాపించాలని, 2040 నాటికి ఒక భారతీయుడిని చంద్రునిపైకి పంపాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని మోదీ అన్నారు.

NSD

**XI - DELHI BRIC**

చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఈవారం న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు భారత్ సందర్శించనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు , ఆయన ఈ నెల 12, 13 తేదీల మధ్య జరిగే 18వ బ్రిక్స్ సదస్సుకు హాజరవుతారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఈరోజు ప్రకటించింది. అస్థిరమైన అంతర్జాతీయ పరిస్థితులు , పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణ , రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారానికి సంబంధించి ఈ పర్యటన ఒక ఉన్నత స్థాయి దౌత్య కార్యక్రమంగా నిలుస్తుందని భావిస్తున్నారు. దాదాపు ఏడేళ్లలో చైనా అధ్యక్షుడు భారత్ లో పర్యటించడం ఇదే మొదటిసారి.

NSD

**REV - DELHI POLICE BRICS ORDER**

ఈరోజు నుండి ఈనెల 14వ తేదీ వరకు దేశ రాజధాని అంతటా డ్రోన్లు అనేక ఇతర చిన్న వైమానిక ప్లాట్‌ఫారమ్‌ల కార్యకలాపాలపై పూర్తి నిషేధాన్ని విధిస్తున్నట్లు , ఢిల్లీ పోలీసులు తెలిపారు. 2026 బ్రిక్స్ సదస్సుకు ముందు, భద్రతాపరమైన ఆందోళనలు పెరిగిన కారణంగా ఈ

చర్యలు చేపట్టినట్టు తెలిపారు. సదస్సు కోసం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లలో భాగంగా ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ ఈ ఉత్తర్వును జారీ చేశారు.

NSD

**PM-RAHIM AGA KHAN**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ప్రముఖ సామాజికవేత్త ప్రిన్స్ రహీం అగా ఖాన్ V ను కలిశారు. దివంగత అగా ఖాన్ IV దేశ అభివృద్ధికి చేసిన శాశ్వతమైన సేవలను తాను గుర్తుచేసుకున్నట్లు మోదీ ఒక సామాజిక మాధ్యమం పోస్ట్ లో తెలిపారు. ఆరోగ్య సంరక్షణ , వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, యువత మహిళా సాధికారత రంగాలలో అగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ తో భారత్ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలపై తాము చర్చించినట్లు ప్రధానమంత్రి తెలిపారు.

NSD

**JAISHANKAR - RAHIM AGA KHAN**

కాగా, విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ కూడా ప్రిన్స్ రహీం అగా ఖాన్ V ను కలిశారు. అగా ఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ ద్వారా సామాజిక అభివృద్ధి , వారసత్వ పరిరక్షణలో జరుగుతున్న ప్రభావవంతమైన కృషి , అలాగే భారత్ విదేశాలలో ఉన్న మరిన్ని అవకాశాల గురించి తాము చర్చించినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సామాజిక మాధ్యమం పోస్ట్‌లో తెలిపారు.

NSD

**REV JITENDRA SINGH-ESTIC**

2 లక్షల 30 వేలకు పైగా స్టార్టప్‌లతో భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద అంకుర పరిశ్రమల అనుకూల వ్యవస్థగా ఉందని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. న్యూఢిల్లీలో ఎమర్జింగ్ సైన్స్ , టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కాంక్లేవ్ 2026 కోసం మంత్రి ఈరోజు కర్టెన్ రైజర్‌ను ప్రారంభించి మాట్లాడారు. ప్రస్తుతం యాభై శాతానికి పైగా స్టార్టప్‌లు మెట్రో నగరాల నుండి కాకుండా చిన్న పట్టణాల నుండి వస్తున్నాయని , ఇది దేశ వ్యాప్తంగా వ్యాపార దక్షత , ఆవిష్కరణల విస్తృత వ్యాప్తిని ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. శాస్త్ర, సాంకేతిక ఆవిష్కరణ రంగాలలో వృద్ధిని వేగవంతం చేయడానికి ప్రభుత్వం 'హోల్ ఆఫ్ గవర్నమెంట్ అండ్ హోల్ ఆఫ్ సొసైటీ' విధానాన్ని అవలంబించిందని మంత్రి తెలిపారు.

NSD

**WOMEN'S ASIA CUP SEMI**

దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్ సెమీ ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌లో ఈరోజు భారత్, బంగ్లాదేశ్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టోర్నమెంట్‌లో తమ ఆధిపత్యాన్ని కొనసాగించాలని భారత్ భావిస్తోంది. గ్రూపు ఏ లో భారత జట్టు థాయ్‌లాండ్ , హాంగ్‌కాంగ్, పాకిస్తాన్‌లను ఓడించి ఆ దశలోని మూడు మ్యాచ్‌లలోనూ విజయం సాధించగా , గ్రూప్ బిలో శ్రీలంక తర్వాత బంగ్లాదేశ్ రెండో స్థానంలో నిలిచింది.

NSD

**DAY - IMD WEATHER**

ఈరోజు ఒడిశాలో భారీ నుండి అతి భారీ వర్షాలు , అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ కలర్ హెచ్చరిక జారీ చేసింది. రాబోయే మూడు నుంచి నాలుగు రోజుల పాటు అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపుర, గంగానది పశ్చిమ బెంగాల్, బీహార్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, మాహే, ఉత్తరాఖండ్‌లలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ సంస్థ అంచనా వేసింది. ఈనెల 15వ తేదీ వరకు తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ , సిక్కింలలో ఉరుములతో కూడిన మెరుపులు , ఈదురు గాలులు వీస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**GFF 2026 UNDERWAY**

ప్రపంచంలోని అతిపెద్ద , అత్యంత ప్రభావవంతమైన వార్షిక ఫిన్‌టెక్ సమావేశాలలో ఒకటైన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ ( GFF) 2026 ఏడవ సంచిక ముంబైలో జరుగుతోంది. "ప్రభావం చూపే సామర్థ్యం: ఏజెంటిక్ AI, టోకనైజేషన్, క్వాంటం – ఆర్థిక సమ్మిళిత్వం కోసం విశ్వసనీయమైన , అనుసంధానించిన, అంతర్జాతీయ వ్యవస్థలు." GFF 2026 ఇతివృత్తంగా ఉంది. ఈ సదస్సులో దేశ బ్యాంకింగ్ రంగ పరిణామ క్రమంలో తదుపరి దశ కృత్రిమ మేధ ద్వారా జరగనున్నదని భారతీయ స్టేట్ బ్యాంక్ ఛైర్మన్ సి.ఎస్.శెట్టి అన్నారు. ఈ సాయంత్రం, కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య

సింధియా 'కనెక్టెడ్ ఇండియా, సాధికారిక ఆర్థిక వ్యవస్థ: ఏఐ ఆర్థిక వ్యవస్థ కోసం విశ్వసనీయ డిజిటల్ మౌలిక సదుపాయాల నిర్మాణం' అనే శీర్షికతో ఒక సెషన్‌లో ప్రసంగించనున్నారు."

NSD

**CIVIL AVIATION**

2025లో 30 బిలియన్ డాలర్లుగా ఉన్న భారత ఏరోస్పేస్ రక్షణ మార్కెట్ల విలువ 2035 నాటికి రెట్టింపు అయి 61 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్ మోహన్ నాయుడు తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'ప్రపంచ ఏరోస్పేస్ సరఫరా వ్యవస్థల్లోకి MSMEల సమ్మిళితం కోసం నిర్వహించిన జాతీయ కార్యక్రమమైన వోర్టెక్స్' సదస్సులో ప్రసంగిస్తూ... 2035 వరకు దేశంలో ప్రయాణీకుల విమాన రాకపోకలు ఏటా 8.9 శాతం చొప్పున పెరుగుతాయని , ఇది ప్రపంచంలోని ఏ ప్రధాన ఆర్థిక వ్యవస్థకైనా అత్యంత వేగవంతమైన వృద్ధి అని రామ్మోహన్ నాయుడు అన్నారు.

NSD

**E-COMMERCE RULES**

భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల శాఖ , ఇ-కామర్స్ రంగానికి పారదర్శకమైన సమతుల్యమైన నియంత్రణ చట్రాన్ని సులభతరం చేస్తూ , వినియోగదారుల రక్షణను బలోపేతం చేసే లక్ష్యంతో , వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) నిబంధనలు , 2020ని వినియోగదారుల రక్షణ (ఇ-కామర్స్) (సవరణ) నిబంధనలు, 2026 ద్వారా సవరించింది. ఈ సవరించిన నిబంధనలు , ఇ-కామర్స్ సంస్థలపై అనవసరమైన నియంత్రణ భారాలను మోపకుండా, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించే సమతుల్య విధానాన్ని వ్యాపారం చేసే సౌలభ్యం అవసరాన్ని పరిగణనలోకి తీసుకుంటూ , డిజిటల్ మార్కెట్‌ప్లేస్‌లో తలెత్తుతున్న వినియోగదారుల ఆందోళనలను పరిష్కరించడానికి దోహద పడతాయి.

NSD

**CHOUHAN - DRYLAND CONGRESS 2026**

మూడు రోజుల గ్లోబల్ డ్రైలాండ్ కాంగ్రెస్ 2026 న్యూఢిల్లీలో జరుగుతోంది. "Transforming Dryland Agriculture with South-South Cooperation" అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం జరుగుతోంది. "Breeding for Tomorrow: Accelerating Genetic Gains" - "Climate-

Resilient Dryland Landscapes" వంటి వివిధ అంశాలపై ప్యానెల్ చర్చలు జరుగుతున్నాయి.

NSD

**CRUDE OIL MIDDAY**

అంతర్జాతీయ ముడి చమురు ధరలు ఈరోజు స్వల్పంగా పెరిగాయి , బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు 100 అమెరికన్ డాలర్ల పైన కొనసాగుతోంది. అమెరికా ఇరాన్ దేశాల మధ్య సంఘర్షణ ప్రారంభమైనప్పటి నుండి ఇరుదేశాలు నౌకా రవాణాపై తమ భీకర దాడులను ప్రారంభించిన నేపథ్యంలో, తాజా నివేదిక వెలువడే సమయానికి , ఇంట్రా-డే ట్రేడ్‌లో బ్రెంట్ క్రూడ్ 0.1 శాతం పెరిగి, బ్యారెల్‌కు 101 అమెరికన్ డాలర్ల 30 సెంట్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ 0.2 శాతం పెరిగి , బ్యారెల్‌కు 96 అమెరికన్ డాలర్ల 27 సెంట్ల వద్ద ట్రేడ్ అవుతోంది. కాగా, నవంబర్‌లో జరిగే అమెరికా మధ్యంతర ఎన్నికల తర్వాత ఇరాన్‌తో యుద్ధం వెంటనే ముగుస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిన్న వ్యాఖ్యానించారు.

NSD

## FUR. REV. PM-SPACE SUMMIT

Prime Minister Narendra Modi said that India supports a safe, secure, peaceful and sustainable space domain anchored in international law, dialogue and multilateral cooperation. He said, scientific data must serve the common good, with openness and integrity. He was virtually addressing at the International Space Summit in Paris today. The Prime Minister stressed that cooperation over confrontation sustainability over short-term gain and inclusion over exclusion must be prioritized as orbits become more crowded, and actors more numerous. He said, India's approach is rooted in Vasudhaiva Kutumbakam that is One Earth, One Family, One Future and this spirit must now travel beyond Earth. He said, India's space journey reflects this philosophy. He said, for centuries, space inspired our imagination and today it shapes life on Earth, from climate and crops to oceans and communities. He said, the promise of space is infinite. Highlighting the remarkable growth of country's space journey, Mr. Modi said Chandrayan-3 made India the first nation to land near the lunar south pole and Aditya-L1 is unlocking the secrets of the Sun. He said an Indian visited the International Space Station last year. He said, India aims to

establish an Indian space station by 2035 and send an Indian to the Moon by 2040. He said, country's guiding principle is clear their benefits must reach all humanity. Lauding the role of ISRO in space journey, Mr. Modi said ISRO has earned global admiration for its excellence and cost-effective missions. He said, its capabilities serve farmers and fishermen, weather forecasting, disaster management and navigation and more than 430 satellites from 34 countries have travelled to space aboard Indian rockets. He said, ISRO's technologies and partnerships serve not only India, but the wider world. He appreciated the contribution, dedication and hard work of generations of Indian scientists, engineers and technicians. The Prime Minister said that ISRO has built its reputation mission by mission, success by success, and given India a place of pride among spacefaring nations.

## XI - DELHI BRICS

Chinese President Xi Jinping will visit India this week to attend BRICS Summit in New Delhi. Chinese foreign ministry today announced that at the invitation of Prime Minister Narendra Modi, President Xi will attend the 18th BRICS Summit from 12 to 13 this month. The visit is expected to be a high-profile diplomatic engagement for BRICS cooperation amid a volatile global situation, ongoing conflict in West Asia and the Russia-Ukraine war. This will be Xi's first visit to India in nearly seven years. Ahead of Xi's visit, National Security Advisor Ajit Doval and Chinese Foreign Minister Wang Yi had held extensive talks in Beijing last month on the boundary issue, maintaining peace and tranquility along the border and steps to improve bilateral relations.As the current chair of the influential grouping, India will host the 18th BRICS Summit Saturday and Sunday in New Delhi. The Ministry of External Affairs had said India's BRICS chairship is guided by the theme: 'Building for Resilience, Innovation, Cooperation and Sustainability', reflecting Prime Minister Modi's vision of a people-centric approach rooted in the spirit of 'Humanity First'. The New Delhi BRICS summit will bring together the world's major emerging economies. BRICS, originally comprising Brazil, Russia, India, China, and South Africa, expanded in 2024 to include Egypt, Ethiopia, Iran, and the UAE and Saudi Arabia, with Indonesia joining in 2025.Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, Uzbekistan and Vietnam became BRICS partner countries last year. BRICS has evolved into a key platform for emerging economies to advocate for greater representation in global

governance, reform international financial institutions, strengthen trade and investment links, and advance sustainable development goals. It emerged as an influential grouping as it brings together 11 major emerging economies of the world, representing around 49.5 per cent of the global population, around 40 per cent of the global GDP and around 26 per cent of the global trade.

**PM-RAHIM AGA KHAN**

Prime Minister Narendra Modi today met eminent philanthropist Prince Rahim Aga Khan V in New Delhi. In a social media post, Mr Modi said, he fondly recalled the late Aga Khan IV and his enduring contributions to development efforts. The Prime Minister said, they discussed ways to further strengthen India's partnership with the Aga Khan Development Network in healthcare, agriculture, rural development, youth and women empowerment.

**JAISHANKAR - RAHIM AGA KHAN**

External Affairs Minister Dr S Jaishankar today met eminent philanthropist and 50th Imam of the Ismaili community Prince Rahim Aga Khan V in New Delhi. In a social media post, Dr Jaishanakar said, they discussed the impactful work in social development and heritage preservation by the Aga Khan Development Network and further opportunities in India and abroad.

**GFF 2026 UNDERWAY**

The seventh edition of the Global Fintech Fest (GFF) 2026, one of the world's largest and most influential annual fintech conferences is underway in Mumbai. The theme of GFF 2026 is "Potential to Impact: Agentic AI, Tokenisation, Quantum - Trusted, Connected, Global Systems for Inclusive Finance." More from our correspondent...

[VOICE CAST]

Today is the third day of the Global Fintech Fest in Mumbai. Addressing a session titled "Agentic AI and the Future of Banking in a Billion-User Nation," State Bank of India Chairman C. S. Setty said the next phase of India's banking transformation will be driven by artificial intelligence.RBI Governor Sanjay Malhotra, SEBI Chairman Tuhin Kanta Pandey, and former

UIDAI Chairman Nandan Nilekani are scheduled to address various sessions on Agentic AI, tokenisation and quantum technology.In the evening, Union Minister Jyotiraditya Scindia will address a session titled "Connected India, Empowered Finance: Building Trusted Digital Infrastructure for the AI Economy."Prarthna, Akashvani News, Mumbai.

**REV -DELHI POLICE BRICS ORDER**

Ahead of the BRICS Summit 2026, the Delhi Police has imposed a blanket ban on the operation of drones and several other small aerial platforms across the national capital from today till 14th of this month citing heightened security concerns. Delhi Police Commissioner Anurag Kumar issued the order under Section 163 of the Bharatiya Nagarik Suraksha Sanhita (BNSS), 2023, as part of enhanced security arrangements for the Summit. The restrictions will remain in force until Monday. According to the order, the prohibition covers a wide range of aerial platforms, including drones or Unmanned Aerial Vehicles (UAVs), Unmanned Aircraft Systems (UAS), quadcopters, remotely piloted aircraft, paragliders, paramotors, hang gliders, microlight aircraft, small powered aircraft, hot air balloons, and para-jumping from aircraft. The Delhi Police said the decision was taken based on intelligence inputs suggesting that anti-social elements or terrorist groups could misuse such aerial platforms to pose a threat to public safety, VIPs, and vital government installations during the period. The police have also warned that anyone found in violation of the order will face legal action under Section 223 of the Bharatiya Nyaya Sanhita (BNS), which addresses disobedience of an order duly promulgated by a public servant. The BRICS Summit will be held on 12th and 13th of this month.

**CIVIL AVIATION**

Union Minister of Civil Aviation K Ram Mohan Naidu has said that India's aviation sector has witnessed a complete transformation under the leadership of Prime Minister Narendra Modi. Addressing a conference VORTEX- a National initiative for MSME Integration into Global Aerospace

Supply Chains in New Delhi, Mr Naidu said that the sector which was once considered as an exclusive sector, has now become inclusive opted by the people of all classes. The Minister said that the government is moving with the vision of Atmanirbharta in the sector from manufacturing components to Made in India aircrafts. The Minister informed that Indian aerospace and defence markets which was valued at 30 billion dollars in 2025 is now projected to be doubled at 61 billion dollars in the year 2035. He also said that the passenger air traffic in the country is expected to grow at 8.9 percent year on year through 2035 which is the fastest for any major economy in the world.

( Byte- K Rammohan Naidu in mail )

Secretary, Ministry of Civil Aviation, Samir Kumar Sinha said, India the the third largest domestic aviation market in the world. He said, the number of Airports has grown from 74 in 2014 to 166 at present. He also informed, there were only 350 aircrafts in 2014 and the number has reached more than 850.

## DAY - IMD WEATHER

India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall, with isolated extremely heavy rainfall, over Odisha for today. The Weather Agency has forecast heavy rainfall over Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, Tripura, Gangetic West Bengal, Bihar, Jharkhand, Chhattisgarh, Kerala, Mahe and Uttarakhand for the next three to four days. The Met Department has forecast thunderstorms accompanied by lightning and gusty winds over Tamil Nadu, Puducherry, Karaikal, Andhra Pradesh, Telangana, Sub-Himalayan West Bengal and Sikkim till the 15th of this month. Similar conditions are likely to prevail over the Andaman and Nicobar Islands, Arunachal Pradesh, East Uttar Pradesh and Madhya Pradesh till tomorrow. Hot and humid weather conditions over Coastal Andhra Pradesh for today.

## CRUDE OIL MIDDAY

Global crude oil prices rose marginally today, with Brent crude remaining above 100 US dollar a barrel. Traders braced for deeper supply disruptions after Iran and the United States launched their largest attacks on shipping

since the conflict began. By the time of the latest report, Brent crude was trading 0.1 per cent up at 101 US dollars and 30 cents per barrel in intra-day trade. West Texas Intermediate crude was trading 0.2 per cent up at 96 US dollars and 27 cents per barrel. Meanwhile, US President Donald Trump yesterday predicted that the war with Iran would end immediately after the US midterm elections in November, adding that oil prices would fall sharply once the elections are over.

## CHOUHAN - DRYLAND CONGRESS 2026

The three-day Global Dryland Congress 2026 is underway in New Delhi. The programme is being held on the theme, "Transforming Dryland Agriculture with South-South Cooperation." Panel discussions are being held on various themes, including "Breeding for Tomorrow: Accelerating Genetic Gains" and "Climate-Resilient Dryland Landscapes." Union Minister for Agriculture and Farmers Welfare, Shivraj Singh Chouhan, will address the Congress in the post lunch session.

## WOMEN'S ASIA CUP SEMI

In Cricket, India will take on Bangladesh in the semi final match of Women's Asia Cup today in Dubai. The match will begin at 08:00 PM IST. India will look to maintain their dominant run in the tournament. Harmanpreet Kaur’s team won all three group matches, beating Thailand, Hong Kong and Pakistan convincingly. Bangladesh finished second in Group B behind Sri Lanka. India have won 21 of their 24 T20 meetings with Bangladesh and are unbeaten against them in their last eight encounters. Bangladesh’s last Asia Cup win over India came in 2018, when they stunned India to claim their first title. Bangladesh, however, have improved significantly in recent years, pushing Australia, England and India in major tournaments and recently beating Pakistan in the UK.

## E-COMMERCE RULES

The Department of Consumer Affairs, Government of India, has amended the Consumer Protection (E-Commerce) Rules, 2020 through the Consumer Protection (E-Commerce) (Amendment) Rules, 2026, with the objective of strengthening consumer protection while facilitating a transparent and balanced regulatory framework for the e-commerce sector. The amended Rules seek to address emerging consumer concerns in the digital

marketplace while taking into account the need for Ease of Doing Business and a balanced approach that protects consumer interests without imposing unnecessary regulatory burdens on e-commerce entities.

**REV JITENDRA SINGH-ESTIC**

Science and Technology Minister Dr. Jitendra Singh today said that India is the world's third largest startup ecosystem with more than two lakh 30 thousand startups. The Minister today launched the curtain raiser for the Emerging Science, Technology and Innovation Conclave (ESTIC) 2026 in New Delhi. He said more than fifty percent of startups are now coming from small towns and not metros which reflects the widening reach of entrepreneurship and innovation across the country. The Minister said that the government has adopted the Whole of Government and Whole of Society approach to accelerate growth in science, technology and innovation. He said the conclave provides an opportunity for closer interaction among researchers, innovators, Startups, entrepreneurs, industry and policymakers, with the objective of creating a more integrated ecosystem for science and technology. He stressed that science today cannot remain confined to scientists alone. The Minister said communication, management and market expertise are equally important to make scientific research successful, sustainable and commercially viable. Principal Scientific Adviser to the Government Ajay Kumar Sood said that the conclave embodies a whole-of-government approach and brings together young innovators, policymakers, institutions and industry around a common national vision.

The three-day conclave will feature plenary talks, 12 thematic technical sessions, panel discussions, presentations by science and technology leaders and deep-tech Startups, exhibitions, poster presentations and B2B-B2G connect meetings. It will also feature a technology-oriented exhibition showcasing India's emerging startup and deep-tech ecosystem, which will be open to the public from the second day. The three-day conclave will be held from 27th to 29th of next month this year at Bharat Mandapam in New Delhi.